నైజీరియాలో రాజకీయ కల్లోలం

సైనిక తిరుగుబాట్లు పూర్వాపరాలు

ఇటీవల నైజీరియాలో మరొక సైనిక తిరుగుబాటు సంభవించింది. గత సెప్టెంబరులో ప్రారంభమైన సైనిక తిరుగుబాటు పరిణామంగా కర్నల్ గోవన్ అధికారం చేపట్టి వచ్చారు. గోవన్ హయాంలో నైజీరియాలో ప్రేమ్చుని యున్న రాజకీయ సంక్షోభం పరిష్కార మౌతుందా? జననిచెప్పడం సాహసమే అవుతుంది. నూతన పరిణామం ఏక్షణంలోనైనా సంభవించితే అందులో ఆశ్చర్య పడవలసిన అవసరం లేదు.

స్వతంత్ర, ప్రజాతంత్ర నైజీరియాకోసం సాగించే పోరాటంలో ఇది అత్యంత క్లిష్ట దశ. ఇప్పటి రాజకీయ పరిస్థితిని అంచనా వేయాలంటే అంతకుముందు పరిస్థితులను కూడా సింహావలోకనం చేయవలసి ఉంటుంది.

1960 లో నైజీరియా స్వాతంత్ర్యం పొందింది. అంతకు పూర్వం నైజీరియా బ్రిటిష్ వలస వాదులు తమ ప్రయోజనాల ననుసరించి రూపొందించుతూ ఉండేవారు. ఆఫ్రికాలో తమ సామ్రాజ్యాన్ని నిర్మించుకొనేటప్పుడు బ్రిటిషువాళ్లు, లోగోళిక, జాతి, మత, సాంఘిక వ్యత్యాసాలను లెక్కచేయకుండా విభిన్న తెగల వారిని జాతులవారినీ ఒకే రాజకీయ వ్యవస్థ కింద గుదిగుచ్చారు, అందుకు చక్కని ఉదాహరణ నైజీరియా.

నైజీరియా ఉత్తర ప్రాంతం "హౌసా" తెగలవారు నిండి ఉంది. వీరింకా ఫ్యూడల్ దశలోనే ఉన్నారు. వీరి మతం ముస్లిం. పశ్చిమ ప్రాంతంలోను, తూర్పు ప్రాంతంలో "ఇబో" "యోరుబా" తెగల వారున్నారు. పై జాతులకి వీరికి సంబంధం లేదు. వీరు వేరే జాతులవారు. సాంఘికంగా రాజకీయంగా వీరు చాలా ముందుకు పోయి నవారు. ఎక్కువ భాగం వీరు క్రైస్తవులు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు నైజీరియా ఉత్తర ప్రాంతపు ఫ్యూడల్‌నాయకుల కొండజాతుల నాయకుల సహాయంతో దేశాన్ని పాలిస్తూ ఉండేవారు. నైజీరియాలో స్వాతంత్ర్యోద్యమం పెల్లుబికినపుడు ఫూడల్ ప్రభావం ఎక్కువగావున్న ఉత్తర ప్రాంతం ప్రధాన పాత్ర వహించే విధంగా, నైజీరియాకు బ్రిటన్ స్వాతంత్ర్యం ఇచ్చింది.

స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన నాలుగు ప్రాంతాలను కలిపి ఒక ఫెడరేషన్‌గా నైజీరియాను ప్రకటించారు. ఉత్తర ప్రాంతం, పశ్చిమప్రాంతం, మధ్య - పశ్చిమప్రాంతం, తూర్పు ప్రాంతం ఈ నాల్గింటితో ఫెడరేషన్ ఏర్పడింది. ఎక్కువమంది జనభా గలిగినదిగనుక ఉత్తర నైజీరియాలో ఉన్నారు. దాని ప్రతినిధులు ఫెడరల్ పార్లమెంటులోనూ, ప్రభుత్వంలోనూ అధికంగా ఉండేవి. ఇది తక్కిన ప్రాంతాలలో అసంతృప్తిని రేకెత్తించింది. ప్రత్యేక తెగల మధ్య తగాదాలను, ప్రాంతీయ వేర్పాటు ధోరణలను పాత రాజ్యాధికారులు ప్రోత్సహించుతూ వచ్చారు. ఆ విధంగా తమ పట్టు గట్టుపుకోవాలని యత్నించేవారు.

పోర్చుగీసు దొరతనం, డచ్‌వారు వంశపాలలో ఇతర ప్రాంతంలవారికి అదికత్వత, నిరంతర పన్నులకు సంకేతాలకు దారి తీశాయి. 1954 డిసెంబరులో ఫెడరల్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలోను, 1965 అక్టోబరులో పశ్చిమ నైజీరియా ఎన్నికలలో పరిస్థితి అనిశ్చితంగా వుంది. బాలాట్లు పరిస్థితి అనిశ్చితంగా ఉండి పోయింది. ఒక దశలో ఫెడరేషన్ కూలి పోతుందని పించింది. పశ్చిమ నైజీరియాను ఉత్తర ప్రాంతతెగ నాయకులు నియంత్రణలో పాలించుతున్న నేషనల్ డెమాక్రటిక్ పార్టీ ప్రభుత్వ యంత్రాన్ని దుర్వినియోగ పరిచి ప్రతిపక్ష పార్టీ ఎన్నికలను ఉపయోగించింది. అల్లకల్లోలాలు, హత్యలు పశ్చిమ నైజీరియాలో నిత్యకృత్యాలయ్యాయి. ఎన్నికల ప్రచారంలో చనిపోయినవారు దజన్లకొందీ ఉన్నట్లు అధికారులే అంగీకరించారు.

మొదటి సైనిక తిరుగుబాటు

ఫెడరేషన్‌లోను, వివిధ ప్రాంతాలలో అధికారానికై తగువులు, వివిధ తెగలమధ్య తగువులు దేశఐక్యతను బలహీన పరచాయి. ఈ పరిస్థితులలో 1966 జనవరి 15 న జనరల్ ఇరోన్సీ నాయకత్వాన సైనికప్రభుత్వం ఏర్పడింది.

జనరల్ ఇరోన్సీ నాయకత్వాన జరిగిన తిరుగుబాటు సులభంగా నెగ్గడానికి కారణం, అంతకు ముందున్న బలేవా ప్రభుత్వాన్ని ప్రజలు తీవ్రంగా నిరసించడమే. అవినీతి, లంచగొండితనం, బంధుప్రీతి మొదలైన దుర్గుణాలను చూసి ప్రజలు విసిగిపోయారు. బలేవా ప్రభుత్వం కార్యక్రమం స్థూలంగా ఇది: తీవ్రమైన మార్పులున్న సంస్కరణలేవీ ఉండవు: ప్రయివేటు పెట్టుబడి ఆర్థిక వ్యవస్థ; విదేశీ పెట్టుబడిదారులకు పూర్తి స్వేచ్ఛ. ఈ అభివృద్ధి నిరోధక విధానాలకు తోడు సామాజిక మార్పులను కోరిన అభివృద్ధికర వ్యక్తులపై నిర్బంధ విధానం అవలంబించారు. అందుచేతనే బలేవా ప్రభుత్వం పట్ల దేశంలో వ్యతిరేకత బయలుదేరింది. బలేవా ప్రభుత్వంపై ప్రజలలో ద్వేషం పెరిగింది.

దేశంలో ఆర్థిక పరిస్థితిరీత్యా అశాంతి నెలకొంది. ఒక ప్రక్క మంత్రులూ, ఇతర ఉన్నతాధికారులూ విలాసా లనుభవించి సొమ్ము చేసుకొంటూ, వీరి జీతాలు సంవత్సరానికి 721 నుండి 3600 పౌండ్లవరకు ఉన్నాయి. సాధారణపౌరుని ఆదాయంమాత్రం సంవత్సరానికి 24 నుండి 200 పౌండ్ల వరకూ ఉండేవి.

జనరల్ ఇరోన్సీ అధికారానికి వచ్చినప్పుడు, పాత ప్రభుత్వంలోని లంచగొండులను శిక్షించాలంటూ అప్పటి తిప్పలుగా లేఖలు వచ్చాయి. వీరందరి కోర్కెలు తీర్చాలంటే కొత్త ప్రభుత్వం మరో ఐదేండ్లవరకు జైళ్ళుకట్టిస్తూ సమాధిస్థలాలు పెంచుకొంటూ పోవాల్సి వస్తుందని ఒక పాత్రికేయుడు హాస్యంగా అన్న మాటలలో అతిశయోక్తి లేదు.

జనరల్ ఇరోన్సీ ప్రభుత్వానికి రాకపూర్వం ప్రాంతీయ ప్రభుత్వాలకు అతి స్వేచ్ఛ వుండేది. దేశ విదేశ వ్యవహారాలలో ఆయా ప్రాంతీయ ప్రభుత్వ విధానాలు "ఎవరికి వారే యమునాతీరే" అన్నట్లుగాఉండేది. ఉదాహరణకు అరబ్బుదేశాలకు ఇజ్రాయిల్‌కు జరిగే ఘర్షణవల్ల తూర్పు నైజీరియా ఒక వైఖరి తీసుకొంటే, పశ్చిమనైజీరియా మరో వైఖరి తీసుకొంది. విదేశీ సహాయం, అర్థికాభివృద్ధి, విద్య మొదలైన వాటి పట్ల కూడా విభేదాలుండేవి.

కాని ఇరోన్సీ ప్రభుత్వం ఈ వ్యవహారాలను ప్రాంతీయ ప్రభుత్వాల చేతిలోంచి ఊడ పెరికింది. నైజీరియా "ఐక్యప్రభుత్వం" అని ప్రకటించింది.

మే 24న ఇరోన్సీ ప్రభుత్వం రాజకీయ పార్టీలను, తెగల సంఘాలను రద్దుచేసింది. ఈఉత్తరువు మూలంగా 107పార్టీలు సంస్థలు రద్దయ్యాయి. ఐతే ఈ రద్దు అభ్యుదయకామక పార్టీలైన సోషలిస్టు వర్కర్స్ అండ్ ఫార్మర్స్ పార్టీ, నైజీరియా యూత్ కాంగ్రెస్, నైజీరియా శాంతిసమితి మొదలైన వాటికికూడా వర్తించింది.

ఫెడరల్ ప్రభుత్వాన్ని రద్దు చేయడం వల్ల ఉత్తర ప్రాంతంలోని ఫ్యూడల్ ప్రభువులకు పెద్ద దెబ్బ తగిలింది. అవినీతిపరులైనవారు 1947 నుండి ఫెడరల్ ప్రభుత్వంలో పెత్తనం చెలాయించుతూ ఉండేవారు. స్వతంత్రం వచ్చిన తర్వాత కూడ వీరి పెత్తనం తగ్గలేదు.

గత జూన్‌లోవారు విడిపోతామని ఆందోళన సాగించారు. అల్లరులు రేకెత్తించారు. వీటిలో 100 మంది చనిపోయారు. 500 మంది గాయపడ్డారు. 300 మంది అరెస్టయారు. తూర్పు ప్రాంతపు గవర్నర్‌కూడా తాము విడిపోతామని బెదరించారు.

ఐతే ఈ ఫ్యూడల్ ప్రభువు అసంతృప్తి ఇరోన్సీ కలుపగా వ్యవహరించక ఇచ్చుకొనాడటం ప్రారంభించాడు. ఫెడరల్ ప్రభుత్వం రద్దు శాశ్వతం కాదని, "ఐక్య ప్రభుత్వం" అనేది తాత్కాలికమని చెప్పడం ప్రారంభించాడు. అయితే ఉత్తర ప్రాంతంలోని ఫ్యూడల్ నిర్బంధ పరిపాలనా యంత్రాంగాన్ని అలాగే ఉంచాడు.

అదివరకటి ప్రభుత్వంకన్నా ఇరోన్సీ ప్రభుత్వం బాగా ఉంటుందని ప్రజలాశించారు. కాని వారి ఆశలు భగ్నమయ్యాయి. ఉత్తర ప్రాంతంలో "హౌసా" జాతివారిపై హత్యాకాండ చెలరేగింది. అక్కడ నుండి "హౌసా" జాతీయులేగాక, ఆ జాతుల ప్రభుత్వోద్యోగులు కూడా వలస పోయారు. తాత్కాలికంగా రెచ్చగొట్టడంలో బ్రిటిషువాళ్ళ పాత్రకూడా ఉంది.

రెండవ తిరుగుబాటు

ఈ పరిస్థితులలో జూలై నెలాఖరులో ఇరోన్సీ ప్రభుత్వాన్ని కుతంత్రోపాయ కర్నల్ గోవన్ అధికారంలోకి వచ్చారు. ఉత్తర ప్రాంతంలోని మైనారిటీ జాతి అంగాస్ జాతికి చెందినవాడు. 30 ఏండ్ల గోవన్ మత రీత్యా క్రైస్తవుడు. ఇతను 12 ఏండ్లు సైనిక పదవులలో ఉన్నవాడు. ఘనా, సౌందర్ల్‌లలో తర్ఫీదు పొందాడు. బ. రా. న. సేనలో కాంగోలో పనిచేశాడు. తిరుగుబాటుకు పూర్వం సర్వసేనాధిపతిగా ఉన్నాడు.

గోవన్ రాజకీయ అభిప్రాయాలేమిటో స్పష్టంగా తెలియదు. కాని అతడు గత జనవరిలో ఇరోన్సీ ప్రభుత్వం తీసుకున్న తిరుగుబాటు గురించి చెప్పినమాటలు కొంత ఆందోళన కల్గిస్తున్నాయి. "ప్రజలకు వ్యతిరేకంగా సైనికులలో ఒక భాగం తీసుకున్న దురదృష్టకరమైన ఒకతీవ్రచర్యవల్ల దేశంపినాశపరిస్థితిలో పడింది." అనిగోవన్ దానినిగురించి అన్నాడు.

ఇరోన్సీ తిరుగుబాటును అపుడు దేశమంతా హర్షించింది. పైగా అది "ప్రజలకు" వ్యతిరేకంగా సాగించింది కాదు.

అవినీతిపరులైన రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా, ముఖ్యంగా ఉత్తరప్రాంత ఫ్యూడల్ ప్రభువులకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు.

అవాలోవో, ఎనహారోఫో అనే వారిని మరో 14 మంది రాజకీయ నాయకులను కర్నల్ గోవన్ విడుదల చేశాడు. అవాలోవో. 1962 లో రాజద్రోహ నేరం క్రింద అరెస్టు చేయబడ్డాడు. పాత ప్రభుత్వంతో ఇతనికెట్టి సంబంధం లేదు. ఇతడు నిష్కళంక వ్యక్తి.

ఫెడరల్ అసెంబ్లీలో ప్రతిపక్ష కార్యాచరణ గ్రూపుకు ఇతడు నాయకుడు. ఉత్తర ప్రాంతపు ఫ్యూడల్ ప్రభువుల పార్టీలన నార్దరన్ పీపుల్సు కాంగ్రెస్ (యన్. పి. సి.) నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నైజీరియన్ సిటిజెన్సు (యన్.సి. యన్. సి.) లో కలిసి మిశ్రమ ప్రభుత్వం ఏర్పడింది. జాతీయోద్యమాన్ని ప్రారంభించిన "యన్.సి.యన్.సి." ఇలాఫ్యూడల్ ప్రభువులపార్టీతో అవకాశవాద వైఖరితో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచ దాన్ని అవాలోవో వ్యతిరేకించాడు.

1959-64 వరకూ పైన చెప్పిన రెండు పార్టీల మిశ్రమ ప్రభుత్వం కొనసాగింది. కాని 1964 ఎన్నికలలో యన్. పి. సి. ఒంటరిగా పోటీచేసింది. దీనివల్ల యాక్షన్‌గ్రూప్, యన్. సి.యన్.సి. కలిసి ఎన్నికల ఒప్పందం చేసుకున్నాయి.

మామూలు ప్రజాతంత్ర పద్ధతు లున్నట్లయితే, ఎన్. పి. సి ఓడిపోయేది. కాని ఆ పార్టీ ఎన్నికలను ఒక ప్రాయోగిక కసాయి చేసింది. పశ్చిమ ప్రాంతంలో దాని మిత్రులైన అభివృద్ధి నిరోధక గ్రూపుకు అకిన్‌బోలా పార్టీ కూడా (జనవరి తిరుగుబాటులో ఇరవు చనిపోయారు.) ఇదే పద్ధతులవలంబించింది. అంచుపన్నే గత సంవత్సర మంతా నైజీరియాలో అల్లకల్లోలాలతో నిండిపోయింది.

కర్నల్ గోవన్ తిరుగుబాటును ఏలోనైనా నాయకులమధ్య తగాదాగా భావించరాదు. అలాగే తెగల తగాదాగాను ఎంచరాదు.

ఫ్యూడల్ ప్రభువుల పెత్తనంగల ఉత్తరప్రాంతపు "హౌసా" తెగలు, పులుమీ తెగలు ఒకప్రక్క దక్షిణ ప్రాంతపు తెగలన్నీ ఒక ప్రక్కా ప్రధానంగా నిలబడి ఉన్నాయి.

ఐతే నేటి ఘర్షణ ప్రధానంగా రాజకీయమైనదేగాని తెగలదికాదు. 1947లో బ్రిటన్ దుద్దిన ఫెడరల్ విధానం, ప్రాంతీయ విధానంలో ఉత్తర ప్రాంత ఫ్యూడల్ ప్రభువులకు ప్రధాన స్థానం ఇవ్వబడింది.

దీనిలో వివిధ ప్రాంతాలమధ్య, తెగల మధ్య చీలికలు పెరిగాయి. ప్రాంతీయ ప్రభుత్వాలలో ఫెడరల్ ప్రభుత్వంలో అవినీతి పెచ్చుపెరిగింది.

ఫ్యూడల్ ప్రభువులకూ, పెంపొందుతున్న నైజీరియా పెట్టుబడిదారులకూ జరిగే రాజకీయ పోరాటంలో విదేశీ సామ్రాజ్యవాదం జోక్యం కలుగచేసుకొని విభజించి పరిపాలించే అనే నీతిని ప్రయోగించాలని చూస్తూంది.

అవాలోవోసు విడుదల చేయడంలో గోవన్ లక్ష్యం, తన సైనిక పాలనను, ఎట్టి కళంకమూ లేని ఒక ప్రజా రాజకీయ నాయకునితో సంబంధం ఏర్పరచడానికి కావచ్చు.

అవాలోవోకూడా సైనిక నాయకులకు తన సహకార మందిస్తానని వాగ్దానం చేశాడు. కాని ఈ కలయిక ఎన్నాళ్ళుంటుందో చెప్పలేం.

యువపార్టీలు, మరింతసమరశీల రాజకీయ పార్టీలు (ఇవుడు నిషిద్ధమై వున్నాయి) కలిసి విశాల ఐక్యజాతీయ సంఘటన ఏర్పరచాలి. అదొక్కటే ఈ పరిస్థితిలో సరియైన నాయకత్వాన్ని ఏర్పరచగలదు.

సోషలిస్టువర్కర్సు అండ్ ఫార్మర్స్‌పార్టీ, నైజీరియా యూత్‌కాంగ్రెస్, నార్దరన్ ఎలిమెంట్స్ ప్రోగ్రెసివ్ యూనియన్, యునైటెడ్ మిడిల్‌బెల్టు కాంగ్రెస్, ఎన్.సి.యన్.సి యాక్షన్‌గ్రూప్‌లోని అభ్యుదయ కాముకులు, కలిసి అలాంటి విశాల ఐక్య సంఘటన ఏర్పరచాలి.

అడవి

(రవ పేజీ తరువాయి)

వందల డాలర్లకి వప్పించి జర్గినును విడిపించాడు.

* * *

జర్గిను స్వర్గలోకంలోనుంచి మర్త్యలోకంలోకి దిగజారాడు. కూడ పెట్టిన సొమ్మంతా ఒక్కసారి తుడుచుకుపోయింది. అధికారం పోయింది. చివ్వ మిగిలింది. పని చేసుకోవడానికి కావలసిన జవసత్తులిది వరకే ఉడిగిపోయాయి, ఇప్పుడు ఇంకొకటి అధికం. రోజూ సాగా త్రాగనిదే బ్రతుకే లేదు. ఇదివరకు చినిగిన గుడ్డలైనా సరే బాధించేవి కావు. ఇప్పుడు కాలరుపై సూట్లు, బూట్లకు అలవాటు పడ్డాడు. చివరికి నర్వద్రష్టుడ యాడు. జర్గిను మళ్ళీ ఫ్యాక్టరీ గేట్లు పట్టుకున్నాడు. ఒక నెల తరువాత నేల శుభ్రపరిచే పని దొరికింది. కాని యింకో గంటలో తన స్థానే ఇంకొక బలిష్ఠుడు నియమింపబడి తనుతొలగింపబడ్డాడు. కారణం ఇతనికి బలంలేక పోవడమే. జర్గినుకు ఏడుపొచ్చింది. ఇక అతనికి బ్రతికే ఆశలేదు. చీకటి పడింది. రొట్టెల కొట్ల నుండి ఒక రొట్టె దొంగిలించాడు. పోలీసు వెంటపడ్డాడు. ఎల్లాగో తప్పించుకుని రొప్పుకుంటూ కూలబడ్డాడు రొట్టె తినడానికి. ఇంతలోకే తన ముందుగా ఒక వనిత వెళ్ళింది" అమ్మా! బిచ్చం" అని అరిచాడు. ఆవిడ తిరిగి చూచి "జర్గిను ఇడేమిటి?" అని తెవ్వున కేక వేసింది. ఆవిణ్ణి గుర్తుపట్టాడు. ఓనా స్నేహితురాలు అలీనా. జర్గిన్ తన కథ అంతా చెప్పుకుని ఏడ్చాడు. అలీనా తన దగ్గర డబ్బేం లేదనిచెప్పి మరీజా అడ్రసు ఇస్తాను, అక్కడికి వెళ్ళు అన్నది.

మరీజాకు మొఖం ఎలా చూపేదా అనుకుంటూ చేరాడు ఒక పెద్ద మేడదగ్గరకు. తలుపు తట్టి "మరీజా ఉన్నదా" అని అడిగాడు ఒక అమ్మాయిని. ఆవిడ అతనిని లోపలకూర్చోపెట్టి మరీజా కోసమై పైకి వెళ్ళింది. ఇంతలో పోలీసుల శబ్దాలు వినబడింది. బిలబిలమని చాలామంది యువకులు యువతులు బయటికి వచ్చారు. అటూఇటూ గడుల్లో దాక్కోవడానికి ప్రయత్నించారు. అన్నివైపులా పోలీసులు చుట్టుముట్టడంచేత వాళ్ళకు ఎటూ తప్పించుకోవడానికి వీలు లేకపోయింది. జర్గిన్ కూడా ఒక గదిలో దూరాడు. ఆ గదిలో పేకా, జాదవుబల్లా పాచికలు, సారాబుడ్లు అన్నీ చిందరవందరంగా పడి ఉన్నాయి. పోలీసు లెందుకు వచ్చారో జర్గినుకిపుడర్థమయింది. పోలీసులు యువకు లందర్నీ పట్టుకుని బేడీలు తగిలించారు. అడవాళ్ళందర్నీ డ్రెస్సు చేసుకు రమ్మన్నారు. ప్రక్కగదిలో కాను దూచుకుంటూ మరీజా కనపడింది. మరీజా జర్గినులు ఒకర్నొకరు గుర్తుపట్టారు. కళ్లకూ, బుగ్గలూ, పెదవులకూ, రంగు వేసుకుని, చెంపలమీద పెద్దలోలకులు వేసుకుంటే మరీజా వికృతంగా కనపడింది జర్గినుకు. ముసుపటికన్న చాలా పాలిపోయింది. బుగ్గలరంగుని పాలిపోయిన కళ్ళు బయటపెడుతున్నాయి, చాలా చిక్కిపోయింది. ముసుపటి వేషంలోని సౌందర్యం మార్దవం, కళ్ళలోని తళతళలు, బుగ్గల సుసువు సౌందర్యం అంతరించింది దాని స్థానే మొద్దుబారిన మొఖం. కంపుకొట్టేనోరు, గరుకుగున్న పళ్ళు, లోతుకుపోయిన చిక్కిన్లు, రంగుపూసుకున్నా, రంగు కనుబొమ్మలు, రంగుపెదవులు, కృత్రిమ సౌందర్యాన్ని చాటుతున్నాయి. గదిలో నెండ్లయితే, ఎన్. పి. సి ఓడిపోయేది. కాని ఆ పార్టీ ఎన్నికలను ఒక ప్రాయోగిక కసాయి చేసింది. పశ్చిమ ప్రాంతంలో దాని మిత్రులైన అభివృద్ధి నిరోధక గ్రూపుకు అకిన్‌బోలా పార్టీ కూడా (జనవరి తిరుగుబాటులో ఇరవు చనిపోయారు.) ఇదే పద్ధతులవలంబించింది. అంచుపన్నే గత సంవత్సరమంతా నైజీరియాలో అల్లకల్లోలాలతో నిండిపోయింది.

"చాల్లే నీకోసం వాళ్ళంతా కష్టకాయలు కాచుకుని చూస్తుంటే" అని మందలించి ఒక క్వార్టరు ఇచ్చి ఇంటికి వెళ్ళమంది.

జర్గిను పరవరి ఇంటికి వెళ్ళలేదు. వెళ్ళడానికి సిగ్గయింది. పని దొరకందే ఇల్లు చూడగూడదను కున్నాడు. ఆరోజంతా తిరిగాడు. వ్యర్థమయింది. రాత్రి ఇంటికి తిరిగి వస్తూంటే ఒక హోటలో మీటింగ్ అవుతూంది. పోనీ అరాత్రి అక్కడ గడిపి పచ్చాడు మళ్ళీ పనికోసం తిరుగుదామనుకొని మీటింగ్‌లోకి వెళ్ళాడు, ఒక బెంచీలో కూలబడి వెంటనే గుర్రుపెట్టాడు. ప్రక్కనుకి "లేచినను కామ్రేడ్" అన్న సంకేతధ్వనిని ఉలిక్కి పడ్డాడు. 'కామ్రేడ్' అన్న మాటనిని పోలీసును చూచినట్లు ఉలిక్కిపడ్డాడు. ఎవరు తన్ను పిలచింది కామ్రేడ్ అనా? ఒక ఆడమనిషి, జర్గిన్ విస్తుపోయాడు. ఉపన్యాసంవింటూ ఆవిడ ఇతనివంక చూచుతలుగా. కాని ఇతను ఆమెవంకే చూస్తున్నాడు. కొంత ముగ్ధుడైనాడు, తననికామ్రేడ్ అని పిలవ వలసిన అగత్యమేమిటా అని తర్కించు కున్నాడు. ఆవిడ తదేకదీక్షతో వింటూంది, ముఖంమీద ఆవేశం కనబడుతూంది, ఆమె అంతగా వినే ఉపన్యాసం ఏ మిటా అని ఉపన్యాసకుడివంక తలత్రిప్పాడు. ఈ ఉపన్యాసకుడు ఇదివరకటి ఉపన్యాసకులవలె లేడు. చినిగిన షర్టుపై మానినకోటు వేసుకున్నాడు. షరాయిమీద అక్కడక్కడా మరకలున్నాయి. చిరుగడ్డం అలనిపోయిన ముఖాన్ని తెలియచేస్తూంది. అతని గొంతుక బొంగురుపోయింది. కాని వాగ్ధాటి గంగా ప్రవాహంలా ఉంది. అతని గొంతు ఆవేశంతో వణకుతుంది. బాధతో దీనంగా ఉంది. అది వింటే పసలకుండా కాళ్ళు కట్టేస్తుంది. మనస్సు బంధించేస్తుంది.

"ఇవన్నీ వింటారు. నిజమే! అని ఒప్పుకుంటారు. అయితే రోజూ సంగతేగా అనుకుంటారు. మనకర్మ అని తిరిగి పోతారు. ఎక్కడికి? మీ ఇళ్ళకు, ఇండ్లు అనబడే చీకటికోణాలకు. ఊపిరినలవని దుర్గంధపు వాసన గుప్పుమంటూంది. ఒక మూలా నానారకాల దుస్తులున్నాయి.

ఒక్క క్షణంలో మరీజా ప్రస్తుత వృత్తి తెలిసిపోయింది. వెంటనే అతని బళ్ళుగగుర్పొడిచింది. జర్గిను నానా అవస్థల పాలయ్యాడు. ఆగాధంలో అడుగువరకూ జారాడు కాని తన కుటుంబం కూడా అంతవరకూ సాహసిస్తుందనుకోలా. ఎందరో జారిణులను, కులటలను చూచాడు. వరుపు వృత్తి అంటేనే అసహ్యం పోయింది... కాని...కాని తన మరీజాయె... ఊహించుకోలేక పోయాడు. సహించుకోలేక పోయాడు.

"ఏంఇంత చిక్కిపోయావేసు స్రీచేసిందా. అని గొంతుక నవరించుకున్నాడు.

"అబ్బే, ఏం లేదు. మామూలే. నీవేం అలా అయిపోయావు పోలిక లేకుండా" మరీజా తీక్షణంగా చూస్తోంది.

జర్గిను గొంతులో రాయి పడింది. ఏమని జవాబు చెపుతాడు."మిమ్మల్ని వదిలిపెట్టివెళ్ళిపోయాను. నన్ను క్షమిస్తావా? మరీజా!"

"నీ తప్పేంఉంది ఇందులో. నీవు పిచ్చివాడవు జర్గిన్. ఓనా మనందరినీ పోషించి ఉండేది నీవు ఊరుకుంటే" అంది మరీజా తనను సమర్థించుకుంటూ. "నీవు పోయాక మొదట్లో కన్నపడ్డాము లోకంసంగతి తెలియక...కాని తరువాత...బాగానేఉంది."

జర్గిన్ ఒప్పుకోవాల్సి వచ్చింది. ఒకపిచ్చి పనేకాదు. రెండోసారిూడా ఆ కానర్‌ను చావబాది స్వర్గంనుంచి నరకంలోకి పడ్డానని చెప్పడానికి నోరు విప్పలేక పోయాడు.

"ఎలిజబెటా ప్రక్కవీధిలోఉంది... స్టానిస్లోవాను ఎలుకకరిచి చనిపోయాడు."

జర్గిను కండ్లలో నీళ్ళు తిరిగాయి.

ఇంతలోకే పోలీసులు వచ్చి ఇద్దరినీ లాక్కుపోయారు. జర్గిను బెయిలు తప్పించుకుని పారిపోవడంచేత తనను గుర్తించి శిక్షిస్తారేమోనని భయపడ్డాడు. అందుకనే మారుపేరు చెప్పాడు. పోలీసులారీలో పోతూంటే వీధిలో ప్రజలందరూ తేరిపార చూస్తున్నారు. యువకులు మొగం వ్రేలవేసుకున్నారు. యువతులు తలలెత్తి వెక్కిరిస్తున్నారు సిగ్గులేకుండా.

అరోజంతా జెయిలులో గడిపాడు. జర్గిను సావధానంగా ఆలోచించుకోవడానికి వీలయింది. పూర్వస్మృతులన్నీ ఒక్కసారి గుర్తుకువచ్చినవి. ముసలి తండ్రి, ముద్దుల ఓనా, వసిపావ అంటనాను, చిన్నతమ్ముడు స్టానిస్లోవాను ఒక్కొక్కరే తన్ను విడిచి పోయారు...తనకు మంచి గొరవాన్ని కాపాడుకోవడానికి తాముపడ్డ అవస్థలు జ్ఞాపకం వచ్చినవి. అతని హృదయంలో పుండు రేగింది.

యువకుల్ని వదలివేశారు, యువతులకి తలో ఒకరికి బదుడాలర్ల ఫైను వేశారు. నాళ్ళ యజమానురాలు ఆపైకమంతా చెల్లించింది. ఇలాంటి అరెస్టులు వీళ్ళకిమామూలే.

మరీజా తన వంగతి అంతా చెప్పింది. జర్గినుకు. నల్లమందు అలవాటు చేస్తారట ఈ వృత్తి వదలిపోకుండా, అందుకని శరీరమంతా బలహీన మయిందని, రోజుకు తలఒకనికి మూడు డాలర్ల చొప్పున. రోజుకు ఇరవై డాలర్లదాకా వస్తుందనీ, అందులో ఏం మిగలదని పైగా అప్పు అవుతుందని చెప్పింది.అందువల్ల యజమానురాలికి కట్టుబడి ఉండాల్సి ఉంటుందట. ఆవిడ ఏజంట్లు అప్పు దేశాల్లో ఉన్నారట. జపాను, ఫ్రాన్సు...చాలా నుండి ఏం గతిలేక దీనికి ఒప్పుకుంటారట. మధ్యలో పారిపోవామన్నా పోనివ్వరట...చాలా మంది ఈ హేయమైన వృత్తిని బ్రతకలేక నానా కష్టాలు పాలవుతారట.

జర్గిన్ తన కథ అంతా చెప్పాడు. ఎలిజబెటా మొఖం చూడడానికి సిగ్గుపడుతున్నాడన్నాడు. కొంచెం డబ్బిస్తే ఏదైనా పని సంపాదించుకుంటానన్నాడు.

"చాల్లే నీకోసం వాళ్ళంతా కష్టకాయలు కాచుకుని చూస్తుంటే" అని మందలించి ఒక క్వార్టరు ఇచ్చి ఇంటికి వెళ్ళమంది.

జర్గిను పరవరి ఇంటికి వెళ్ళలేదు. వెళ్ళడానికి సిగ్గయింది. పని దొరకందే ఇల్లు చూడగూడదను కున్నాడు. అరోజంతా తిరిగాడు. వ్యర్థమయింది. రాత్రి ఇంటికి తిరిగి వస్తూంటే ఒక హోటలో మీటింగ్ అవుతూంది. పోనీ అరాత్రి అక్కడ గడిపి పచ్చాడు మళ్ళీ పనికోసం తిరుగుదామనుకొని మీటింగ్‌లోకి వెళ్ళాడు, ఒక బెంచీలో కూలబడి వెంటనే గుర్రుపెట్టాడు. ప్రక్కనుకి "లేచినను కామ్రేడ్" అన్న సంకేతధ్వనిని ఉలిక్కి పడ్డాడు. 'కామ్రేడ్' అన్న మాటనిని పోలీసును చూచినట్లు ఉలిక్కిపడ్డాడు. ఎవరు తన్ను పిలచింది కామ్రేడ్ అనా? ఒక ఆడమనిషి, జర్గిన్ విస్తుపోయాడు. ఉపన్యాసంవింటూ ఆవిడ ఇతనివంక చూచుతలుగా. కాని ఇతను ఆమెవంకే చూస్తున్నాడు. కొంత ముగ్ధుడైనాడు, తననికామ్రేడ్ అని పిలవ వలసిన అగత్యమేమిటా అని తర్కించు కున్నాడు. ఆవిడ తదేకదీక్షతో వింటూంది, ముఖంమీద ఆవేశం కనబడుతూంది, ఆమె అంతగా వినే ఉపన్యాసం ఏ మిటా అని ఉపన్యాసకుడివంక తలత్రిప్పాడు. ఈ ఉపన్యాసకుడు ఇదివరకటి ఉపన్యాసకులవలె లేడు. చినిగిన షర్టుపై మానినకోటు వేసుకున్నాడు. షరాయిమీద అక్కడక్కడా మరకలున్నాయి. చిరుగడ్డం అలనిపోయిన ముఖాన్ని తెలియచేస్తూంది. అతని గొంతుక బొంగురుపోయింది. కాని వాగ్ధాటి గంగా ప్రవాహంలా ఉంది. అతని గొంతు ఆవేశంతో వణకుతుంది. బాధతో దీనంగా ఉంది. అది వింటే పసలకుండా కాళ్ళు కట్టేస్తుంది. మనస్సు బంధించేస్తుంది.

"ఇవన్నీ వింటారు. నిజమే! అని ఒప్పుకుంటారు. అయితే రోజూ సంగతేగా అనుకుంటారు. మనకర్మ అని తిరిగి పోతారు. ఎక్కడికి? మీ ఇళ్ళకు, ఇండ్లు అనబడే చీకటికోణాలకు. ఊపిరినలవని దుర్గంధపు వాసన గుప్పుమంటూంది. ఒక మూలా నానారకాల దుస్తులున్నాయి.

ఒక్క క్షణంలో మరీజా ప్రస్తుత వృత్తి తెలిసిపోయింది. వెంటనే అతని బళ్ళుగగుర్పొడిచింది. జర్గిను నానా అవస్థల పాలయ్యాడు. ఆగాధంలో అడుగువరకూ జారాడు కాని తన కుటుంబం కూడా అంతవరకూ సాహసిస్తుందనుకోలా. ఎందరో జారిణులను, కులటలను చూచాడు. వరుపు వృత్తి అంటేనే అసహ్యం పోయింది... కాని...కాని తన మరీజాయె... ఊహించుకోలేక పోయాడు. సహించుకోలేక పోయాడు.

"ఏంఇంత చిక్కిపోయావేసు స్రీచేసిందా. అని గొంతుక నవరించుకున్నాడు.

"అబ్బే, ఏం లేదు. మామూలే. నీవేం అలా అయిపోయావు పోలిక లేకుండా" మరీజా తీక్షణంగా చూస్తోంది.

జర్గిను గొంతులో రాయి పడింది. ఏమని జవాబు చెపుతాడు."మిమ్మల్ని వదిలిపెట్టివెళ్ళిపోయాను. నన్ను క్షమిస్తావా? మరీజా!"

"నీ తప్పేంఉంది ఇందులో. నీవు పిచ్చివాడవు జర్గిన్. ఓనా మనందరినీ పోషించి ఉండేది నీవు ఊరుకుంటే" అంది మరీజా తనను సమర్థించుకుంటూ. "నీవు పోయాక మొదట్లో కన్నపడ్డాము లోకంసంగతి తెలియక...కాని తరువాత...బాగానేఉంది."

జర్గిన్ ఒప్పుకోవాల్సి వచ్చింది. ఒకపిచ్చి పనేకాదు. రెండోసారిూడా ఆ కానర్‌ను చావబాది స్వర్గంనుంచి నరకంలోకి పడ్డానని చెప్పడానికి నోరు విప్పలేక పోయాడు.

"